BBC LEARNING ENGLISH

# How do I…

## Talk about someone’s personality

*This is not a word-for-word transcript.*

**సౌమ్య**

హాయ్ ! ‘How do I…’ కార్యక్రమానికి స్వాగతం. నేను సౌమ్య. నాతో పాటూ Phil కూడా ఉన్నారు.

**Phil**
Hello, everybody. Welcome!

**సౌమ్య**

ఇవాల్టి ఎపిసోడ్‌లో మనుషుల వ్యక్తిత్వాన్ని, గుణగణాలను ఇంగ్లిష్‌లో ఎలా వివరించాలో తెలుసుకుందాం. ముందుగా, ఇక్కడ కొందరు తమ కుటుంబంలోని వ్యక్తుల వ్యక్తిత్వం గురించి వివరిస్తున్నారు. విందాం.

*What's your brother like?*
*He’s so friendly but he’s a little lazy.*

*What’s your mother like?*
*She’s funny, but a little shy.*

*What’s your father like?*
*He’s too serious and so quiet.*

**సౌమ్య**

గమనించారా? ఇక్కడ అందరూ వాళ్ళ కుటుంబ వ్యక్తుల వ్యక్తిత్వాల గురించి అనేక విధాలుగా వర్ణించారు. ప్రతీ సంభాషణ ఒకే ప్రశ్నతో మొదలయ్యింది. గమనించారా? ఆ ప్రశ్న ఏమిటంటే ‘what’s he or she like?’ మనం ‘is like’ ను ఒకరి వ్యక్తిత్వం గురించి అడగడానికిగానీ లేదా ఒకరి వ్యక్తిత్వాన్ని వర్ణించడానికిగానీ వాడతాం. ఈ ప్రశ్నకు సంబంధించిన ఉచ్చారణ గురించి Phil చెప్తారు. విని, ప్రాక్టీస్ చెయ్యండి.

**Phil**
Listen carefully to the pronunciation of ‘what’s’. Listen and repeat.

‘What’s he like?’

**సౌమ్య**

Well done! మొదటి సంభాషణలోని వ్యక్తిని ఎలా వర్ణించారో గుర్తుందా? మళ్లీ విందాం.


© British Broadcasting Corporation 2018

*‘He’s so friendly but he’s a little lazy.’*

**సౌమ్య**

ఇక్కడ రెండు పదాలు వాడారు. మొదటిది ‘friendly’...స్నేహపూర్వకమైన. Friendly కి ముందు ‘so’ అని వాడారు. విన్నారా? ఏదైనా ఒక అంశాన్ని నొక్కిచెప్పడానికి ‘so’ అని వాడతాం. రెండో పదం ఏమిటి?

**Phil**
It was ‘lazy’ did you hear the word in front of this word?

**సౌమ్య**

అవును. Lazy కి ముందు ‘a little’ అని అన్నారు. ఈ పదాన్ని నెగటివ్ అర్థంలో వాడతాం. ‘A little’ అంటే కొంచం అని అర్థం.

**Phil**
That’s right, so we can say a little lazy and little silly. Let’s practice saying that whole sentence. Listen and repeat.

‘He’s so friendly but he’s a little lazy.’

**సౌమ్య**

Great! తరువాతి సంభాషణ కూడా అదే ప్రశ్నతో మొదలయ్యింది. మళ్లీ విందాం.

*‘What’s your mother like?’*

**సౌమ్య**

వాళ్ళమ్మను ఎలా వర్ణించారో చూద్దాం.

*‘She’s funny, but a little shy.’*

**సౌమ్య**

ఇక్కడ మనకు ‘funny’ and ‘shy’ అనే రెండు పదాలొచ్చాయి. ఈ రెండిటినీ ‘but’ అనే పదంతో కలిపాం. ఒక పాజిటివ్ పదం, ఒక నెటగివ్ పదం కలిపి చెప్పాల్సి వచ్చినప్పుడు ‘but’...కానీ అని వాడతాం.

**Phil**
Yes, so I could say that you are a little lazy, but so friendly.


© British Broadcasting Corporation 2018

**సౌమ్య**

ధన్యవాదాలు! అవునేమో!

**Phil**
Let's practise saying whole sentence repeat after me.

'She's funny, but a little shy.'

**సౌమ్య**

చివరి సంభాషణ కూడా మరో సారి విందాం.

*'He's too serious and so quiet.'*

**సౌమ్య**

ఇక్కడా 'too' అని వాడారు. 'Too' అంటే చాలా ఎక్కువ అని అర్థం. వ్యక్తిత్వం గురించి చెప్పేటప్పుడు 'too' అని వాడితే నెగటివ్ అర్థం వస్తుంది.

**Phil**
So, I can say somebody is too loud, or too old.

**సౌమ్య**

అవును. 'Too serious' and 'so quiet'..ఈ రెండూ కూడా నెగటివ్ అర్థంలోనే వస్తాయి.

**Phil**
That's right. So we can say somebody is too quiet and a little lazy.

**సౌమ్య**

Great! మీకు వ్యక్తుల గుణగణాల గురించి, వ్యక్తిత్వాల గురించి ఇంగ్లిష్‌లో ఎలా చెప్పాలో వచ్చేసింది. ఇప్పుడు కొంత సాధన చేద్దాం. మిమ్మల్ని ఎవరైనా మీ సోదరుడి గురించి అడిగారనుకుందాం.

*'What's your brother like?'*

**సౌమ్య**

మీ సోదరుడు ఇతరుల పట్ల స్నేహపూర్వకంగా ఉంటాడు అని ఇంగ్లిష్‌లో చెప్పండి. తరువాత Phil చెప్పిన వాక్యంతో సరిపోల్చుకోండి.


© British Broadcasting Corporation 2018

**Phil**
He’s friendly.

**సౌమ్య**

Did you say the same?
ఇంకోటి ప్రయత్నిద్దాం.  ఈసారి అతను ఇతరులను బాగా నవ్విస్తాడు అని చెప్పండి.

**Phil**
He’s funny.

**సౌమ్య**

Phil చెప్పినట్టే చెప్పారా? అయితే మీకు శుభాకాంక్షలు! చెప్పినట్టే చెప్పారా? అయితే మీకు శుభాకాంక్షలు! ఇవాల్టి కార్యక్రమం ముగించే సమయం వచ్చేసింది. ఇవాళ మీరు నేర్చుకున్నవన్నీ మీ స్నేహితులతో కలిసి సరదాగా ప్రాక్టిస్ చెయ్యండి. ‘Too’ ‘so’ ‘a little’..ఇవన్నీ వాడడం మరచిపోకండేం!

**Phil**
Good idea! Goodbye everyone!

**సౌమ్య**

Goodbye!


© British Broadcasting Corporation 2018